# ఫైనల్

నగారా దగ్గర కూర్చున్నతనికేసి తలూపాడు డైరెక్టర్...
పాట మొదలైంది.
'పువ్వే నాది... పూజే నీది...
అందం నాది... పొందే నీది..'

ప్రముఖ గాయని హస్కీగా పాటిన పాటకి అనుగుణంగా తొడలని ప్రవోకింగ్‌గా ఎగరేస్తోంది, స్విమ్మింగ్ పూల్‌లో హీరో చేతుల మధ్య ఉన్న హీరోయిన్ చేతులు నీళ్లలో ఊపుతూ ...

'రాతిరంతా ఉండిపో...'

'జాతరంతా చేసిపో...'

తన చేతుల మీద పడుకుని ఉన్న ఆమె పొట్ట మీదకి వంగాడు హీరో... అతను అక్కడ ముద్దు పెట్టగానే దగ్గరగా ముడుచుకుంది హీరోయిన్...

'కట్...' చిరాగ్గా చెప్పాడు డైరెక్టర్.

తన చేతుల మధ్య ఉన్న హీరోయిన్‌ని నెమ్మదిగా నీళ్లలోకి దింపాడు హీరో..

కాసేపాలోచించి చెప్పాడు డైరెక్టర్.

'పేకప్...'

☆☆☆

'అందుకే నే కొత్తవాళ్లు వద్దన్నది... పాతవాళ్లయితే అలవాటుగా చేసుకుపోతారు. ఈ కొత్తవాళ్లకి జంకు ఎక్కువ.. ఇలా అయితే మన సినిమా ఆడినట్టే ... అసలే పాటలో జనాలు లేచి వెళ్లిపోతారు ... కాసిని మంచి సీనులుంటే కాసేపైనా చూస్తారు. ఈళ్లేమో బొత్తిగా బిగుసుకుపోతున్నారు... నువ్వేదో ఇరగదీస్తావని నమ్ముకుంటే నా పుట్టి ముంచేట్టున్నావ్..' అన్నాడు నిర్మాత ఖాళీ అయిన గ్లాసులోకి ఇంకో పెగ్ ఒంపుకుంటూ...

వరుసగా మూడు సినిమాల ఫ్లాప్స్ అతనివి... కాస్తో కూస్తో పేరున్న నిర్మాత కాబట్టి తట్టుకుని నిలదొక్కుకోగలిగాడు... కానీ ఫైనాన్సియర్ మాత్రం ఈసారి పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదు... కనీసం అడ్వాన్స్ కూడా ఇయ్యలేదు... 'ప్రింట్ చూసి సినిమా బాగుంటే కొందాంలెండి' అన్నారు ఎప్పుడూ ముహూర్తానికి ముందే అడ్వాన్స్ ఇచ్చే రెగ్యులర్ బయ్యర్స్ కూడా...

డైరెక్టర్‌దీ దాదాపు అదే పరిస్థితి... యాభైపైన సినిమాలు తీసాడు అప్పటిదాకా. అందులో ఐదు సూపర్ డూపర్ హిట్స్... సగానికిపైగా ఎబౌ ఏవరేజ్‌లు... కానీ రెండేళ్ల నించీ ఒక్క హిట్ కూడా లేదు. ముందు అడ్వాన్స్ ఇచ్చిన నిర్మాతలు కూడా అవి వది లేసుకున్నారు...

ఆ పరిస్థితిలో వాళ్లిద్దరూ కలిసి పార్ట్‌నర్స్‌గా ఓ సినిమా చేద్దామనుకున్నారు. ఎలాగైనా పెద్ద హిట్ కొట్టాలనే తపనతో అయిదు నెలలు కష్టపడి ఓ మాంచి వెరైటీ రొమాంటిక్ లవ్‌స్టోరీ తయారు చేసాడు ... కథ చాలా పకడ్బందీగా కుదిరింది... ముఖ్యంగా లేడీస్‌కి విపరీతంగా నచ్చే ఓ వెరయిటీ పాయింటుంది అందులో... అందుకే ఆ సబ్జెక్ట్ నిర్మాతకి కూడా నచ్చేసింది విపరీతంగా.... కథలోనే ఇమిడి పోయే మంచి కామెడీ ట్రాక్ దొరికింది... మ్యూజిక్ కూడా బ్రహ్మాండంగా కుదిరింది...

''ఇప్పటి హీరోయిన్‌లు చూపించాల్సినవన్నీ ఒకటి రెండు సినిమాల్లోనే చూపించేస్తున్నారు... దాంతో జనాలకి వాళ్లని చూడాలంటే మొహం మొత్తుతుంది... కాబట్టి కొత్త హీరోయిన్‌ని తీసుకుందాం'' అన్నాడు డైరెక్టర్.


సరేనన్నాడు నిర్మాత.. వెంటనే మరో అయిడియా వచ్చింది డైరెక్టర్‌కి..

''మనకథ చాలా పవర్‌ఫుల్... హీరోని కూడా కొత్త వాడిని పెడితే ఎట్రాక్టివ్‌గా ఉంటుంది... పైగా హీరో హీరోయిన్లు ఇద్దరికి రెమ్యూనరేషన్ ఇవ్వఖ్ఖర్లేదు... ఆ డబ్బుతో పాటలు రిచ్‌గా తీద్దాం .. మిగతా క్యారెక్టర్ ఆర్టిస్టులందరినీ మంచి పేరున్నవాళ్లని పెడదాం''

దానికి సరేనన్నాడు నిర్మాత...

# ఓ పాత్ర కథ

-ఇవటూరి శ్రీనివాస్




పేపర్ ఎనౌన్స్‌మెంట్ ఇచ్చి చాలామందికి స్క్రీన్ టెస్ట్ చేసారు... అందరిలోకీ శృతి బాగా నచ్చింది ఇద్దరికీ... అందమైన ఫొటోజనిక్ మొహంతో పాటు, చూడగానే పిచ్చెక్కించే షేపులతో ఆకర్షణీయంగా ఉండే శరీరం ఆమెకి ఎస్సెట్...

కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో ప్రవేశం వుండి, డాన్స్ కూడా బాగా చేసే కమల్ హీరోగా సెలెక్టయ్యాడు.

ప్యాచ్ వర్క్ తప్ప అంతా అయిపోవచ్చింది.. రెండురోజుల క్రితమే పాటల షూటింగ్ మొదలైంది... అప్పుడే మొదలైంది ప్రాబ్లమ్ కూడా ...

తన చేతిలో ఖాళీ గ్లాస్ కిందపెడుతూ అన్నాడు డైరెక్టర్.

''యాక్షన్, సెంటిమెంట్ సీన్లలో ఇద్దరూ అదరగొట్టేశారు... ముఖ్యంగా క్లైమాక్స్‌లో సీనియర్ యాక్టర్లే ఆశ్చర్యపోయారు వాళ్ల నటన చూసి.. మంచి ఇన్‌వాల్వ్‌మెంట్‌తో చేసారు... అయితే ఆ ఇన్‌వాల్వ్‌మెంట్ రొమాంటిక్ సీన్లలో కనిపించట్లేదు.... నేనూ చెపితే అలా బొమ్మల్లా చేస్తున్నారే కానీ మొహాల్లో రావలసిన ఫీలింగ్ రావట్లేదు.. మామూలు సీన్లలో చూపించిన ఈజ్ రొమాంటిక్ సీన్లలో చూపించలేకపోతున్నారు...''

అతని ఖాళీ గ్లాసులో మళ్లీ మందుపోస్తూ చెప్పాడు నిర్మాత...

''నా బొందలా ఉంది... సినిమా అంతా ఎంత యాక్ట్ చేస్తే ఏం లాభం... రేపు వాల్‌పోస్టర్‌పైన వేసే పాటల స్టిల్స్‌లో ఈ ఇద్దరూ ఇలాగే ఏ ఫీలింగ్ లేకుండా ఉంటే అసలు సినిమాకెవడొస్తాడు... పాటలు రిచ్‌గా మారిషస్‌లో సముద్రం పై తీద్దాం... న్యూజిలాండ్

లో తీద్దాం అన్నావ్... 'అసలు సీన్లు' సరిగా రానప్పుడు న్యూజిలాండ్‌లో తీస్తేనేం... నూజివీడులో తీస్తేనేం.. ఇదిగో డైరెక్టరూ... ఉన్నదంతా ఊడ్చి ఇందులో పెట్టాం మనమిద్దరమూ... ఇది కనక ఫ్లాప్ అయిందంటే ఇండస్ట్రీలో మన కథ ముగిసినట్టే... అది గుర్తుంచుకో...''

''నువ్వూరికే కంగారు పడకు... ఇంత చేసినవాడిని ఈ ఒక్క విషయంలో ఏదో మార్గం చూడలేకపోతానా...? కాస్త స్థిమితంగా ఆలోచించనీ...''

☆☆☆

''రండి... మీ గురించే చూస్తున్నా...'' చెప్పాడు వాళ్లని చూడగానే...

''సారీసర్... పొద్దున్న సీన్ బాగా రాలేదులా ఉంది... మీకు కోపం వచ్చినట్టుంది...'' అన్నాడు కమల్ డైరెక్టర్‌ని చూడగానే... పక్కనే హీరోయిన్...

''నో... అదేంలేదు... బానే చేసారు... కానీ కొంచెం పెర్‌ఫెక్షన్ రావాలి ... అందుకే ప్రాక్టీస్ చేయొచ్చని పిలిపించాను...'' అంటూ లేచి ఎదురుగా ఆడియో సిస్టమ్ కేసి నడిచి క్యాసెట్ పెడుతుండగా ఫోన్ మోగింది.

ఫోన్ ఎత్తిన డైరెక్టర్ మొహంలో ఫీలింగ్స్ మారాయి.

''అలాగా... ఎప్పుడు...?''

''.....''

''సరే ... నేను వెంటనే వస్తున్నాను...'' అంటూ ఫోన్ పెట్టేసాడు...

''సారీ ... నాకు బాగా కావలసిన ఒకతనికి యాక్సిడెంట్ అయింది ... నేను అర్జంటుగా వెళ్లాలి...'' అంటూ కాసేపాగి, ''పోనీ మీరీపని చెయ్యండి... ఆ క్యాసెట్‌లో మన సినిమా పాటలున్నాయి ... అవి ఎలా పిక్చరైజ్ చేద్దామనుకున్నానో మీకు చెప్పాను కదా ... గుర్తుందా...?''

గుర్తుందన్నట్టు తలూపారిద్దరూ...

''గుడ్... అయితే మీరు ఆ పాటలు వింటూనే చెప్పిన స్టెప్స్ ప్రాక్టీస్ చెయ్యండి. అక్కడి పని అయిపోగానే నేను వచ్చేస్తాను... ఓకే ...''

''సరేసార్...!'' చెప్పారిద్దరూ...

వార్డ్‌రోబ్ తెరిచి లోపల హేంగర్స్‌కి ఉన్న కాస్ట్యూమ్స్ చూపిస్తూ చెప్పాడు.

''ఇవిగో ఇవి పొద్దున్న పాటలో వాడిన కాస్ట్యూమ్స్... ఇవి మిగతా పాటల్లో వాడే కాస్ట్యూమ్స్... ఇవి వేసుకుని ప్రాక్టీస్ చెయ్యండి. ఆ మూడ్ క్రియేట్ అవుతుంది...''

కారు తాళం తీసుకుని బయటకు నడుస్తూ డోర్ దగ్గర ఆగి చెప్పాడు...

''డోర్ క్లోజ్ చేసుకోండి ... డిస్టబెన్స్ లేకుండా ఉంటుంది ...''

☆☆☆

విశాలమైన హాల్, పక్కన బెడ్‌రూమ్, బాల్కనీ... నీట్‌గా అరేంజ్ అయి ఉన్న ఫర్నిచర్...

''కమల్... స్టార్ట్ చేద్దామా...?'' చెప్పింది శ్వేత...

సరేనంటూ ఆడియో సిస్టమ్ స్టార్ట్ చేసాడు...

''పువ్వు నాది... పూజ నీది...'' పాట స్టార్టయింది...

''ఒక్క నిముషం...'' అంది శ్రుతి

పాట ఆపేసి ఏమిటన్నట్టు చూసాడు.

''సార్... కాస్ట్యూమ్స్ వేసుకుని ప్రాక్టీస్ చెయ్యమన్నారు కదా ...!'' అంటూ ఆ స్విమ్మింగ్ డ్రెస్ తీసుకుని పక్కరూమ్‌లోకి నడిచింది ...

కమల్ కూడా అక్కడే డ్రెస్ ఛేంజ్ అవటం మొదలెట్టాడు.

అయిదు నిమిషాల తర్వాత...

రూమ్‌లోంచి బయటికి వస్తూ చెప్పింది. 'డోర్ క్లోజ్ చెయ్యి ...'

డోర్ క్లోజ్ చేసి, క్యాసెట్ రివ్యూ చేసి మళ్లీ స్టార్ట్ చేసాడు.

షూటింగ్‌లో అందరిముందూ ఆమెకేసి పరీక్షగా చూస్తే ఏమనుకుంటారో అని భయపడేవాడు కమల్... కానీ ఇపుడక్కడ వాళ్లిద్దరే ...

తెల్లటి శరీరం శ్రుతిది... మెడకింద చిన్న 'బ్రా' లాంటి ఆచ్ఛాదనా, నడుము దగ్గర బికినీ తప్ప వేరేమీ లేవు తన వంటిమీద... అయితే ఆ రెండిట్లో ఏదీ కూడా తాము చెయ్యాల్సిన పనిని పూర్తిగా చెయ్యలేకపోతున్నాయి... మొదట్లో విశాలంగా ఎత్తుగా ఉన్న శరీరం ఒక్కసారిగా నడుము దగ్గర సన్నబడి అంతలోనే మళ్లీ విశాలంగా మారింది కింద...

గుండ్రంగా, లోతుగా కదులుతున్న నాభి, తెల్లగా బలంగా సవాల్ చేస్తున్నట్లున్న తొడలూ, బికినీకి రెండువైపులా నడుము కింద వంపూ ...

శ్రుతి పరిస్థితి అలాగే ఉంది... అందరి ముందూ స్విమ్మింగ్ డ్రెస్ వేసుకుని యాక్ట్ చేయడానికి పెద్దగా ఏమీ ఫీల్ కాలేదు తను ... కొత్తగా వచ్చిన హీరోయిన్‌లు నిలదొక్కుకోవాలంటే ఎక్స్‌పోజింగ్ చేయక తప్పదని తెలుసు ... అందుకు సిద్ధమయే ఈ ఫీల్డులోకి దిగింది తను ... కానీ ఇలా క్లోజ్‌డ్ రూమ్‌లో కమల్ ఒక్కడి ముందూ ... ఇలా నుంచుంటే ఏంటో తెలీని సిగ్గు...

తలెత్తి అతనికేసి చూసింది...

కట్‌డ్రాయర్ తప్ప ఏమీ లేదతనికి ఒంటిపైన ... బలంగా కండలు తిరిగిన ఎక్సర్‌సైజ్ బాడీ... విశాలమైన వక్షస్థలం ... లోతుగా ఉన్న కడుపూ... బలంగా నేలకి తన్నినట్లున్న తొడలూ...

''శ్రుతీ...''

కమల్ పిలుపుకి ఈ లోకంలోకి వచ్చింది...

''పాట మొత్తం అయిపోయింది... మనమిలాగే నుంచున్నాం ...'' అన్నాడు నవ్వి...

''లెట్స్ స్టార్ట్...'' అంటూ మళ్లీ రివ్యూ చేసి 'ప్లే' నొక్కాడు...

పాట మొదలైంది...

చేతులు చాపాడు కుమార్... పరిగెత్తుకుంటూ వచ్చి అల్లుకుపోయిందతన్ని .... మెడకిందా, నడుము కిందా రెండు చేతులూ వేసి పైకి లేపాడు...

తన శరీరం కింద అతని చేతుల తాకిడి ... ఏదోలా ఉందామెకి

...

నెమ్మదిగా ముందుకు వంగి తన పొట్టమీద అతను ముద్దు పెట్టుకోగానే... అతని చేతుల్లో దగ్గరగా ముడుచుకుంది...

ఓ నిముషం అలాగే ఉన్నాక పిలిచింది

''కమల్...''

''ఊ...'' ఏదో మత్తులో ఉన్నట్టు పలికాడు...

''కిందకి దింపు నన్ను...''

''ఆఖరి బిట్ ఇంకోసారి ప్రాక్టీస్ చేద్దాం...''

'సరే' అంటూ మళ్లీ మామూలుగా వెనక్కి వాలింది...

అతను మళ్ళీ ఆమె పొట్ట మీద ముద్దుపెట్టుకున్నాక దగ్గరకు ముడుచుకుంది.

ఈసారి కమల్ పిలిచాడు... ''శృతీ...''

''ఊ...'' అంది అరమోడ్పు కన్నులతో మత్తుగా...

''ఆ... ఆఖరి బిట్.. ఇంకోసారి ప్రాక్టీస్ చేద్దాం...''

అలా అయిదారుసార్లు ప్రాక్టీస్ చేసాకా చెప్పాడు...

''శృతీ... కిందకి దిగు.. చేతులు నెప్పి పెడుతున్నాయి...''

నెమ్మదిగా ఏదో అపురూపమైన వస్తువులా సుతారంగా దింపాక అంది...

''అసలు మొదట షూటింగ్‌లో అంత సన్నగా ఉన్న నువ్ నన్ను మోయగలవో లేదో అనుకున్నాను...''

''నిన్ను మోస్తుంటే అసలు బరువే తెలియట్లేదు...'' అన్నాడు నవ్వి.

కాసేపు ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

''ఆ పాటలో రెండో బిట్ ప్రాక్టీస్ చేద్దామా...?'' అన్నాడు కమల్.

సరేనన్నట్టు తలూపింది..

ఆ సీన్‌లో శృతి పరుగెత్తుకుంటూ వచ్చి కమల్‌పైకి ఎగిరి తన కాళ్ల చేతులకి అతన్ని చుట్టేయాలి...

క్యాసెట్ రివ్యూ చేసి స్టార్ట్ చేసాడు మళ్లీ...

రెండో చరణం స్టార్ట్ అవగానే పరుగెత్తుకుంటూ వచ్చి అతనిపైకి ఎగిరింది... స్థిరంగానే ఉన్నా ఆ తాకిడికి బాలన్స్ తప్పి కింద పడ్డాడు కమల్ శృతితో సహా...

తనకింద అతని శరీరం వెచ్చగా తగలటం తెలిసింది శృతికి...

ఏదో తెలీని సంచలనం... ఇదమిద్ధంగా ఇది అని తెలియని అలజడి...

కమల్ స్థితీ అలాగే ఉంది... తన పైనున్న ఆమె శరీరం నించి వస్తున్న ఇంటిమేట్ పరిమళం...

ఆ తర్వాత అతను చేస్తున్న పనికి అడ్డు చెప్పలేదు శృతి...

☆☆☆

''సారీ.. రాత్రి రావటం కుదరలేదు... ప్రాక్టీస్ బాగా అయిందా...'' అన్నాడు డైరెక్టర్ పొద్దున్న వస్తూనే...

''యస్ సార్...'' చెప్పారిద్దరూ ఒకేసారి...

''గుడ్. అయితే షూటింగ్ చేద్దాం...''

☆☆☆

నగారాలో పాట మొదలైంది...

స్విమ్మింగ్ పూల్‌లో తన చేతులపైన ఉన్న శ్వేత పొట్టపైకి వంగి కరుస్తున్నట్టుగా, గాఢంగా కసిగా ముద్దుపెట్టాడు కమల్... ఆమె చేతులు పైకెత్తి తమకంగా కళ్లు మూసుకుని దగ్గరగా ముడుచుకుంది అతని చేతుల్లో...

స్టిల్ ఫొటోగ్రాఫర్‌కి సైగ చేస్తూ నిర్మాతతో చెప్పాడు డైరెక్టర్...

''చూడు... ఆ కళ్లలో కసి... రేపొద్దున్న ఇదే వాల్‌పోస్టర్‌పైన స్టిల్... ఎలా ఉంది...''

''అదిరింది గురూ... ఏం మంత్రం వేసావ్... అంత రెచ్చిపోయి చేస్తున్నారు... మన సినిమా గ్యారంటీగా హిట్టే... అర్జంటుగా మందు కొట్టాలి...'' అంటూ ఆనందంగా వెళ్లిపోయాడు నిర్మాత గెస్ట్‌హౌస్‌కి...

చిన్నగా నవ్వుకున్నాడు డైరెక్టర్...

## ఇంజనీర్ లయ!



డాక్టర్ కావాలనుకుని యాక్టర్ అయ్యానని సాధారణంగా మన సినీ తారలు చెబుతుంటారు. కాని కొందరు చదువు మీద ఆసక్తిని వదులు కోలేక షూటింగ్‌ల బిజీలో వుండి కూడా చదువుతుంటారు. అదే కోవకు చెందుతుంది స్వయంవర మనోహరి. ఈ కొత్త తార ఎవరని అనుకుంటున్నారా? అదేనండీ 'స్వయంవరం'తో చిత్రసీమలోకి అడుగిడి 'మనోహరం'తో ప్రేక్షకుల హృదయాలలో లయ విన్యాసం చేస్తున్న అమ్మాయేనండీ. చదువుపై ఆసక్తిని వదులుకోలేక విజయవాడ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతోంది. షూటింగ్‌ల హడావిడి లేనప్పుడు క్లాసులకు హాజరవుతోంది.

కొత్త హీరో హీరోయిన్లు శృంగార సన్నివేశాల్లో బిడియం లేకుండా, ఫ్రీగా జీవించాలంటే, ఇద్దరిలో కొత్త పోయి చనువు పెరగాలని తనకి తెలుసు.. వాళ్లు మెంటల్‌గా క్లోజ్ అయితేనే ఆ సాన్నిహిత్యం పెరుగుతుంది... ఓసారి సిగ్గు తెరలు పోతే ఇన్‌హిబిషన్స్ వదిలేస్తారు... ఫ్రీగా మూవ్ అవుతారు... అందుకే రాత్రి తను అలా చేసింది... దాని ఫలితం కనపడుతూనే ఉంది...

''సార్...షాట్ రెడీ...'' అన్నాడు అసిస్టెంట్ వచ్చి...

పైకిలేస్తూ అరిచాడు డైరెక్టర్

''ఆల్‌లైట్స్... స్టార్ట్...''